ChimataMusic.com
Patha Patala Parnasala

# అమ్మ కడుపు చల్లగా.. అత్త కడుపు చల్లగా

చిత్రం: సాక్షి (1967)

పాడినవారు: సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

అమ్మ కడుపు చల్లగా.. అత్త కడుపు చల్లగా..

బతకరా పచ్చగా.. పచ్చగా

నీకు వెయ్యేళ్ళు నేనుంటా.. తోడుగా.. నీడగా

అమ్మ కడుపు చల్లగా.. అత్త కడుపు చల్లగా..

బతకరా పచ్చగా.. పచ్చగా

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నా మెడలో తాళిబొట్టు కట్టరా.. నా నుదుట నిలువుబొట్టు పెట్టరా

నా మెడలో తాళిబొట్టు కట్టరా.. నా నుదుట నిలువుబొట్టు పెట్టరా

నీ పెదవి మీద చిరునవ్వు చెరగదురా

నా సిగపువ్వుల రేకైనా వాడదురా.. వాడదురా

బతకరా పచ్చగా.. పచ్చగా

చరణం 2:

చల్లనీ అయిరేణికి మొక్కరా.. చన్నికల్లు మీద కాలు తొక్కరా

చల్లనీ అయిరేణికి మొక్కరా.. చన్నికల్లు మీద కాలు తొక్కరా

చల్లనీళ్ళ కంటనీరు వద్దురా

నా నల్లపూసలే నీకు రక్షరా.. రక్షరా

బతకరా పచ్చగా.. పచ్చగా

చరణం 3:

నా కొంగు నీ చెంగు ముడివేయరా.. నా చెయ్యి నీ చెయ్యి కలపరా

నా కొంగు నీ చెంగు ముడివేయరా.. నా చెయ్యి నీ చెయ్యి కలపరా

ఏడడుగులు నాతో నడవరా

ఆ యముడైనా మన మధ్దికి రాడురా.. రాడురా

బతకరా పచ్చగా.. పచ్చగా

అమ్మ కడుపు చల్లగా.. అత్త కడుపు చల్లగా..

బతకరా పచ్చగా.. పచ్చగా

ChimataMusic.com
Patha Patala Parnasala